# TENTH CLASS MODEL PAPER

## PUBLIC EXAMINATIONS - 2020

## SOCIAL STUDIES PAPER - I

**Time: 2 Hrs. 45 Min.** **Max. Marks: 40**

17 ఈనాడు ప్రతిభ

బుధవారం 3 జూన్ 2020 ■ email: help@eenadupratibha.net

**సూచనలు:**

1. మీకిచ్చిన 2 గంటల 45 నిమిషాల సమయంలో 15 నిమిషాల సమయం ప్రశ్నపత్రం చదివి అవగాహన చేసుకోవడానికి కేటాయించారు.
2. పార్ట్ A లో మూడు సెక్షన్లు (I, II, III) ఉంటాయి.
3. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. సెక్షన్ - III లోని ప్రశ్నలకు అంతర్గత ఎంపిక ఉంటుంది.
4. మీకిచ్చిన జవాబు పత్రంలో పార్ట్ - A కు సంబంధించిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
5. పార్ట్ - B కు చెందిన ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్నపత్రంలో సూచించిన స్థలంలో రాసి పార్ట్ - A కు చెందిన జవాబు పత్రానికి జత చేయండి.

### పార్ట్ - A

#### సెక్షన్ - I

సూచనలు:- i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
ii) ప్రతి ప్రశ్నకు ఒక మార్కు.
iii) ప్రతి ప్రశ్నకు 1 లేదా 2 వాక్యాల్లో సమాధానాలు రాయండి. **7 × 1 = 7**

1. శ్రామిక జనాభా అని ఎవరిని పిలుస్తారు?
2. హిమాలయాల్లోని వేసవి విడిదులకు ఉదాహరణలు ఇవ్వండి?
3. వాటర్‌షెడ్ అనే పదాన్ని చర్చించండి.
4. విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రభుత్వాలు ఎందుకు ప్రయత్నిస్తున్నాయి?

ఈ కింది గ్రాఫ్‌ను పరిశీలించి 5, 6, 7 ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




5. భూమి పంపిణీలో నీవు ఏమి గమనించావు?
6. రైతుబంధు పథకం చిన్న రైతులకు మేలు చేస్తుందా?
7. ఏ రైతుల శాతం తక్కువగా ఉంది?

#### సెక్షన్ - II

సూచనలు:- i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
ii) ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.
iii) ప్రతి ప్రశ్నకు 4 లేదా 5 వాక్యాల్లో సమాధానాలు రాయండి. **6 × 2 = 12**

8. వలస కుటుంబాల్లోని అధిక శాతం పిల్లలు బడి మధ్యలోనే మానేస్తారు. దీనితో మీరు ఏకీభవిస్తారా? మీ సమాధానానికి కారణాలు పేర్కొనండి.
9. పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజలను చైతన్యపరచడానికి రెండు నినాదాలు రాయండి.
10. మన జీవితంలో ఆదాయం కంటే ముఖ్యమైన ఇతర అంశాలకు కొన్ని ఉదాహరణలు ఇవ్వండి.
11. భూగర్భజల వనరుల సంరక్షణకు ఒక కరపత్రాన్ని తయారు చేయండి.
12. "జనాభా పెరుగుదల చాలా సమస్యలకు దారి తీస్తుంది, దీన్ని సమర్థిస్తూ మీ సొంత మాటల్లో రాయండి.
13. కింది పైచార్టును పరిశీలించి విశ్లేషిస్తూ రాయండి.




A. సేవల రంగం
B. పరిశ్రమల రంగం
C. వ్యవసాయ రంగం

#### సెక్షన్ - III

సూచనలు:- i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
ii) ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.
iii) ప్రతి ప్రశ్నకు 8 లేదా 10 వాక్యాల్లో సమాధానాలు రాయండి.
iv) ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపిక ఉంటుంది.
**4 × 4 = 16**

14. పశ్చిమాసియా వెళ్లిన భారత వలస కార్మికుల దుర్భర పరిస్థితులపై మీ స్పందన ఏమిటి?

(లేదా)

భారతదేశంలోని మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహద పడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు. దీనికి కారణాలు ఏమిటి?

15. కింది పేరాను చదివి వ్యాఖ్యానించండి.

ఈ రకమైన అభివృద్ధి సరిగ్గా సుస్థిర అభివృద్ధికి విరుద్ధమైంది. సుస్థిర అభివృద్ధి అంటే భవిష్యత్తు తరాలు తమ అవసరాలను తీర్చుకునే సామర్థ్యాన్ని దెబ్బతీయకుండా ప్రస్తుత తరాల అవసరాలను తీర్చుకోవటం. వేరే మాటల్లో చెప్పాలంటే సుస్థిర అభివృద్ధి అందరికీ ప్రస్తుత, రాబోయే తరాలకు నాణ్యమైన జీవనాన్ని కోరుకుంటుంది.

(లేదా)

కింది పేరాను చదివి, మీ అభిప్రాయం రాయండి.

తక్కువ ధరలకు ఆహార ధాన్యాలు లభించే రేషన్ దుకాణాలు, మీలో చాలా మంది బడిలో తింటున్న మధ్యాహ్న భోజనం, చిన్న పిల్లల సంరక్షణతోపాటు మధ్యాహ్న భోజనం పెట్టే అంగన్‌వాడీ కేంద్రాల వంటి వాటి ద్వారా ప్రభుత్వం ఆహార భద్రత కల్పించడానికి ప్రయత్నిస్తోంది.

16. కింది సమాచారాన్ని పరిశీలించి మీ అభిప్రాయాలను తెలపండి.

**భారతదేశంలో పరిశ్రమలవారీగా కార్మికుల వివరాలు**

| రంగం | నివాసస్థానం | | స్త్రీ, పురుషులు | | మొత్తం కార్మికులు |
|---|---|---|---|---|---|
| | గ్రామీణ | పట్టణ | పురుషులు | స్త్రీలు | |
| వ్యవసాయ | 68 | 8 | 47 | 69 | 53 |
| పారిశ్రామిక | 17 | 34 | 34 | 16 | 22 |
| సేవల | 15 | 58 | 19 | 15 | 25 |
| మొత్తం | 100 | 100 | 100 | 100 | 100 |

(లేదా)

కింది గ్రాఫ్‌ను పరిశీలించి మీ అభిప్రాయాలను తెలపండి.

**భారతదేశంలో ఫెర్టిలిటీ రేటు 1961-2011**




17. మీకిచ్చిన భారతదేశ పటంలో కిందివాటిని గుర్తించండి.

A) ఛోటానాగ్‌పూర్ B) చిల్కా సరస్సు
C) సిమ్లా D) కర్కటరేఖ

(లేదా)

A) $K_2$ శిఖరం B) త్రివేండ్రం
C) తుంగభద్ర నది D) థార్ ఎడారి

### పార్ట్ - B

సమయం: 30 నిమిషాలు మార్కులు: 5

సూచనలు: i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
ii) ప్రతి ప్రశ్నకు $\frac{1}{2}$ మార్కు.
iii) సమాధానాలు ప్రశ్నపత్రంలోనే రాయాలి.
iv) దిద్దిన, కొట్టివేసి రాసిన సమాధానాలకు మార్కులు ఇవ్వరు.
v) ప్రతి ప్రశ్నకు సంబంధించిన జవాబును సూచించే ఆంగ్ల అక్షరాన్ని (A, B, C, D) పక్కన ఇచ్చిన బ్రాకెట్‌లో రాయండి. $10 \times \frac{1}{2} = 5$

1. చిరు లేదా తృణ ధాన్యానికి ఉదాహరణ కానిది.
A) జొన్న B) రాగి C) సజ్జ D) గోధుమ
2. భారతదేశానికి తూర్పుగా ఉన్న పర్వతాలను ఇలా పిలుస్తారు?
A) హిమాచల్ B) ఉత్తరాంచల్ C) పూర్వాంచల్ D) మహాభారత్
3. ఆడవాళ్లలో వలస వెళ్లడానికి ముఖ్యమైన కారణం?
A) విద్య B) ఉద్యోగం C) వ్యాపారం D) వివాహం
4. ప్రత్యామ్నాయ ప్రజాపంపిణీ వ్యవస్థ ఏ జిల్లాలో ప్రారంభమైంది?
A) ఆదిలాబాద్ B) మెదక్
C) నిజామాబాద్ D) రంగారెడ్డి
5. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (UNDP) అభివృద్ధిని సూచించడానికి ఏ ప్రామాణికాలను ఉపయోగించింది?
A) విద్యాస్థాయి B) ఆరోగ్యస్థితి
C) తలసరి ఆదాయం D) పైవన్నీ
6. చిప్కో అంటే
A) చెట్లను హత్తుకోవటం B) చెట్లను నరకటం
C) చెట్లను పెంచడం D) అడవులను పెంచటం
7. భారతీయ వలసల చట్టం చేసిన సంవత్సరం?
A) 1983 B) 1993 C) 1973 D) 1963
8. జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడ ఉంది?
A) చెన్నై B) ముంబయి C) హైదరాబాద్ D) ఢిల్లీ
9. 2011లో భారతదేశ జనసాంద్రత చదరపు కిలోమీటరకు ఎంత?
A) 304 B) 356 C) 382 D) 394
10. ఆహార భద్రత చట్టం చేసిన సంవత్సరం?
A) 2011 B) 2013 C) 2015 D) 2017

**సమాధానాలు**

1-D; 2-C; 3-D; 4-B; 5-D; 6-A; 7-C; 8-C; 9-C; 10-B.

- జి. విశ్వప్రసాద్